# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 97 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 4-7-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.




## గ్రూప్‌వన్‌లో అవకతవకల పై పిటిషన్లు

- ఎలాంటి అవకతవకలు లేవన్న టీజీపీఎస్సీ
- వాదనలు విని విచారాణను నేటికి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్ జులై 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**


తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పిటిషన్లపై విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. తెలుగు మీడియం అభ్యర్థులకు సరైన మార్కులు వేయలేదని పలువురు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదన్నారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు. కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తవం.

-మిగతా 2 లో




# పెట్టుబడులకు సర్కారు అండ

## పెట్టుబడుల ఆకర్షణలో ముందున్న తెలంగాణ




- అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం
- దేశానికి ఫ్యూచర్ సిటీని అందించబోతున్నాం
- ప్రపంచ నగరాలతోనే తమ పోటీ ఉంటుంది
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- మలబార్ గోల్డ్ తయారీ యూనిట్ ప్రారంభంలో సీఎం రేవంత్

**రంగారెడ్డి, జులై 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు

-మిగతా 2 లో



## ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర

- కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**శ్రీనగర్**

కశ్మీర్ హిమాలయ పర్వతాల్లో మంచులింగం రూపంలో కొలువైన శివుడ్ని భక్తులు దర్శించుకునేందుకు కట్టుదిట్టమైన భద్రత మధ్య అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. యాత్ర మార్గాల్లో గగనతలంపై నుంచి కూడా పర్యవేక్షణ సాగుతోంది. 38 రోజుల పాటు సాగే ఈ యాత్ర ఆగస్టు 9 నాటికి పూర్తవుతుంది.3880 మీటర్ల ఎత్తులో ఉండే గుహలో ఉన్న ఈ క్షేత్రానికి గురువారం మొదటి బ్యాచ్ భక్తులు బల్తాల్, నున్‌వాన్ శిబిరాల నుంచి బయలుదేరారు.అనంతనాగ్ లోని పహల్గాం లో నున్‌వాల్ శిబిరం నుంచి 48

-మిగతా2 లో



## అనారోగ్యంతో బాధపడుతున్న కేసీఆర్

- చికిత్స కోసం యశోదాలో చేరిక

**హైదరాబాద్ ,**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. గత కొద్ది రోజులుగా కెసిఆర్ సీజనల్ జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. అయితే గురువారం ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి నగరంలో

-మిగతా 2 లో

## పదేళ్లపాటు బీసీలు యాదికి లేరా

- ఎమ్మెల్సీ కవితకు మహేష్ గౌడ్ చురకలు



**హైదరాబాద్, జులై 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

ఎమ్మెల్సి కవిత ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాసింది బిఆర్ఎస్ నేతగానా? జాగృతి నాయకురాలిగానా? అని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల కోసం కవిత ఉద్యమం ఎక్కడ చేసిందని అన్నారు. పదేళ్ల పాటు బిసిలు గుర్తుకు రాలేదా అంటూ కవితకు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బిసి బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శించారు. కవిత ఇప్పటిదాకా బిసిల కోసం ఒక్క మాట మాట్లాడిందా? అని అన్నారు.

-మిగతా 2 లో

## ప్రధాని మోడీకి ఘనా
# అత్యున్నత పురస్కారం


- రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టింపు వాణిజ్యం
- ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు... పార్లమెంటులో ప్రసంగం
- భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన
- ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు



**న్యూఢిల్లీ జులై 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

భారాత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా

-మిగతా 2 లో



## 5న బీజేపీ అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు


- 10 గంటలకు బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే అవకాశం

**హైదరాబాద్ జులై 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రరావు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. శనివారం నాడు అసెంబ్లీకి ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించి.. ఉదయం 10 గంటలకు బీజేపీ కార్యాలయంలో

-మిగతా 2 లో

## నీలగిరి ఎక్స్ ప్రెస్ కథనానికి స్పందన..
# జిల్లాలకు స్పెషల్ టీమ్స్




- బ్యాంకు కేవైసీ ఆధారంగా నకిలీ పింఛన్ల ఏరివేత
- జిల్లాలకు నాలుగు నుంచి ఐదు గ్రూపులు
- క్షుణ్ణంగా పరిశీలించనున్న అధికారులు
- సెర్ప్ అధికారుల మానిటరింగ్ చనిపోయిన వారివే ఎక్కువ పక్కదారి?
- ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి పలు ఫిర్యాదులు
- “ఆత్మలకు ఆసరా పెన్షన్’ పేరుతో ‘ నీలగిరి ఎక్స్ ప్రెస్’ కథనాలు

**( నీలగిరి ఎక్స్‌ప్రెస్)ఎఫెక్ట్**

**హైదరాబాద్,జులై 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**

పింఛన్ల లబ్దిదారుల విషయంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని ‘ నీలగిరి ఎక్స్ ప్రెస్ ‘ ఆధారాలతో సహా కథనాలను ప్రచురించింది. చనిపోయిన వారి పేరిట జమ అవుతున్న పెన్షన్ల వివరాలను లెక్కలతో సహా బయట పెట్టింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దీనిపై ఫోకస్

-మిగతా 2 లో

## గ్రూప్‌వన్‌లో అవకతవకల
# పై పిటిషన్లు

(మొదటి తరువాయి)

అక్కడ ఉన్న రెండు కేంద్రాలలో 1500 మంది అభ్యర్థులు మెయిన్స్ రాశారు. మిగతా పరీక్షా కేంద్రాల్లో రాసిన వాళ్లలో అంతకంటే ఎక్కువ మందే ఎంపికయ్యారు. కోఠిలోని రెండు కేంద్రాలను కేవలం మహిళలకు కేటాయించడంతో సౌకర్యాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు ఏవేవో అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారు. వారు చేస్తోన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవు. కేవలం అపోహలు మాత్రమేనని వాదించారు. గ్రూప్ 1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95 శాతం, ఆంగ్ల మాధ్యమం అభ్యర్థులు 89.88 శాతం, ఉర్దూ మాధ్యమంలో 0.1 శాతంగా ఉన్నారు. ఏపీలో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఆంగ్ల మాధ్యమ అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారు. టీజీపీఎస్సీకి తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమ అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్ష లేదు. అందరికీ నిపుణులు ఎంపిక చేసిన అంశాల ఆధారంగా మార్కులు వేశారని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఎవాల్యుయేటర్‌కు ఏమైనా మార్గదర్శకాలున్నాయా అని ప్రశ్నించింది. టీజీపీఎస్సీ నుంచి వివరాలు తీసుకొని సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామని నిరంజన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. దీంతో విచారణను ఉన్నత న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది.

## ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర

(మొదటి తరువాయి)

కిమీ రూటు నుంచి, సెంట్రల్ కశ్మీర్ లోని గండెర్‌బాల్ సోనామార్గ్ ఏరియా14 కిమీ బల్తాల్ రూటు నుంచి గురువారం తెల్లవారు జామున బయలుదేరారు. యాత్రికులు 'భంభం బోలే.. హరహరమహాదేవ్' నినాదాలతో ముందుకు సాగారు. ముందుగా భరించలేని వాతావరణంలో కష్టతరమైన మార్గం ఉన్నా వారి ముఖాల్లో ఆనందం తొంగి చూసింది. యాత్రికులు తమకు కట్టుదిట్టమైన భద్రత, ఇతర సౌకర్యాలు కల్పించడంపై సంతోషం వ్యక్తం చేశారు. యాత్రికులతోపాటు కేంద్ర మంత్రి శోభ కరంద్లజే కూడా బల్తాల్ రూటులో బయలుదేరారు. బుధవారం జమ్ము లోని భగవతి నగర్ శిబిరం నుంచి మొదటి బ్యాచ్ 5892 మంది యాత్రికులు బయలుదేరారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. యాత్రికులు మధ్యాహ్నం కశ్మీర్ లోయకు చేరుకోగానే అధికారవర్గాలు, స్థానికులనుంచి వారికి ఘనమైన స్వాగతం లభించింది. గత ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడిలో 22 మంది తుపాకీ కాల్పులకు బలైపోయిన దుర్ఘటన దృష్ట్యా భక్తులకు ఎలాంటి భయాందోళనలు లేకుండా ఉండేందుకు గట్టిభద్రతా ఏర్పాట్లు జరిగాయి. పోలీస్, పారామిలిటరీ విభాగాల నుంచి వేలాది మంది భద్రత సిబ్బందిని నియమించారు.

## అనారోగ్యంతో
## బాధపడుతున్న కేసీఆర్

(మొదటి తరువాయి)

నందినగర్‌లోని తన నివాసానికి కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. గత వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు జర్వం ఆయన్ని ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్‌కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయనకు జ్వరం తీవ్రం కావడంతో ఆస్పత్రికి తీసుకుని వచ్చారు. కెసిఆర్ వెంట భార్య శోభారాణి, కెటిఆర్,హరీష్ రావు, మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఉన్నారు.

# పదేళ్లపాటు బీసీలు
# యాదికి లేరా

(మొదటి తరువాయి)

రాజకీయ శూన్యంలో ఉన్న కవిత ఉనికి కోసమే మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. పదేండ్లు బిసిలకు మాజీ సిఎం కెసిఆర్ ఏం చేశారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల రిజర్వేషన్లు తగ్గించింది కెసిఆర్ కాదా? అని నిలదీశారు. కాంగ్రెస్ లో కోవర్టులున్నారన్న ఎమ్మెల్యే అనిరుధ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనిరుధ్ వ్యాఖ్యలపై తీవ్రంగా పరిగణిస్తున్నామని, పార్టీ నేతలు మాట్లాడేటప్పుడు చూసుకుని మాట్లాడాలని సూచించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడితే ఎలా? అని మండిపడ్డారు. క్రమశిక్షణ విషయంలో రాజీపడేది లేదని, బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

# 5న బీజేపీ అధ్యక్షుడిగా
# రామచంద్రరావు బాధ్యతలు

(మొదటి తరువాయి)

అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. అనంతరం చార్మినార్ దగ్గర ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారని కమలం పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. బీజేపీ హైకమాండ్ ఆదేశాల మేరకే రామచంద్రరావును పార్టీ చీఫ్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. కానీ, రామచంద్రరావు ఎంపికపై అసంతృప్తి వ్యక్తం చేసిన గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ నామినేషన్ వేయడానికి ప్రయత్నించినప్పటికీ కౌన్సిల్ సభ్యుల బలం లేకపోవడంతో ఆయన నామినేషన్ తీసుకోలేదు. దీంతో అసంతృప్తితో ఉన్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. అలాగే, అధ్యక్ష రేసులో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్‌లు కమలం పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు రామచంద్రారావుకు మద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు. దీంతో కిషన్ రెడ్డి స్థానంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎన్నికయ్యారు. ఆయన శనివారం నాడు

# పెట్టుబడులకు సర్కారు అండ

(మొదటి తరువాయి)

చేయడం సంతోషంగా ఉందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని చెప్పారు.మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్




జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 'పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్‌స్టలెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాంఅని సీఎం తెలిపారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్‌ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.

# ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

(మొదటి తరువాయి)

ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్-ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు



చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు.

## నీలగిరి ఎక్స్ ప్రెస్ కథనానికి స్పందన..
# జిల్లాలకు స్పెషల్ టీమ్స్

(మొదటి తరువాయి)

పెట్టింది. అనర్హులు. చనిపోయిన వారి పేరిట పక్కదారి పడుతున్న పింఛన్లపై ఫిర్యాదులు కూడా రావడంతో సెర్ప్ అధికారులు అలర్ట్ అయ్యారు. ప్రతి జిల్లాకు స్పెషల్ టీమ్స్ పంపనున్నట్లు సమాచారం. పింఛన్లు పొందుతున్న లబ్దిదారులు కేవైసీ ఆధారంగా సకిలీల ఏరివేత కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిసింది. బ్యాంకుల వారీగా వివరాలు సేకరించి నిజమైన అర్హులకు పింఛన్లు అందేలా పకడ్బందీ చర్యలు తీసుకోనున్నట్లు
సమాచారం.

**- అక్రమ పింఛన్లకు చెక్**

రాష్ట్రంలో అక్రమ పింఛన్ల ఏరివేతకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతున్నది. చనిపోయిన వారిపేరున వారి ఖాతాల్లో జమచేసి పింఛన్లు కాజేస్తున్నారని. అనర్హులు తీసుకొంటున్నారని ఫిర్యాదులు ప్రభుత్వానికి వచ్చాయి. అదే విధంగా ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగుల కుటుంబ సభ్యులు పింఛన్లు పొందుతున్నారని, అక్రమంగా సదరం సర్టిఫికెట్ పొంది తీసుకొంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీటిపైనా ' నీలగిరి ఎక్స్ ప్రెస్ ' కథనాలు ప్రచురించింది. రాష్ట్రంలో 42,08,129 మంది పింఛన్ దారులున్నారు. ఇందులో ఎక్కువగా 14,95,320 మంది వృద్ధులు, 15,09,793 మంది వితంతువులు పింఛన్లు తీసుకుంటున్నారు. ఇప్పుడు వీరిలో అనర్హులను గుర్తించి తొలగించేందుకు స్పెషల్ బృందాలు రంగంలోకి దిగనున్నాయి. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలన చే యనున్నారు. ప్రతి జిల్లాలో నాలుగైదు స్పెషల్ బృందాలను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ బృందాలు క్షేత్రస్థాయిలో నేరుగా లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి, వారి గుర్తింపు వివరాలు. జీవన స్థితిని తనిఖీ చేయనున్నారు. పింఛన్ లబ్దిదారుల వివరాలను సమగ్రంగా తనిఖీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

**- సెర్ఫ్ టీమ్స్ ఏం చేస్తారంటే..?**

సెర్ప్ టీమ్స్ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ని పింఛన్ లబ్దిదారుల ఆధార్, బ్యాంకు ఖాతాలు, ఇతర గుర్తింపు పత్రాలను తనిఖీ చేస్తారు. గ్రామాల వారీగా సర్వే చేసి అనర్హుల జాబితాను రూపొందిస్తారు. ప్రత్యేక లాగిన్ ద్వారా అనర్హుల పేర్లను ఆన్లైన్ చేస్తారు. ఎం పీడీవోలు, అక్కడి నుంచి డీఆర్డీవోలు, సెర్ప్ అధికారులు, కలెక్టర్లు, డైరెక్టరుకు పంపి స్తారు. తనిఖీ సమయంలో ఇంటి దగ్గర అందుబాటులో లేనివారు, వలస వెళ్లిన వారి విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోవాలనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ముం దుకెళ్లనున్నారు. ఈ ప్రక్రియతో ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయ నున్నారు.

**- గతంలో ఇష్టారాజ్యంగా పింఛన్లు**

రాష్ట్రంలో ఎక్కువ శాతం ఫించన్లు బ్యాంకు ఖాతాల్లో పడుతున్నాయి. మరికొన్ని బయో మెట్రిక్, పోస్ట్ ఆఫీస్ల ద్వారా ఇప్పటికీ అంద జేస్తున్నారు. బ్యాంకు ఖాతాలో పింఛన్ డబ్బులు జమ అవు తుండడంతో ఆ వ్యక్తి బతికి ఉన్నాడా లేక మృతి చెందాడా. అనేది నిర్ధారించుకోవడం కష్టమవుతున్నది. ఏటీఎం కార్డు ద్వారా డబ్బులు డ్రా చేసే వెసులుబాటు ఉండడంతో అనర్హులను గుర్తించడం ప్రభు త్వానికి సవాల్ గా మారింది. అయితే, గతంలో రాజకీయ పైరవీలతో ఇష్టారాజ్యంగా పింఛన్లు మంజూరు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. అనర్హులు పింఛన్ అందుకుంటున్నారని ఫిర్యాదులు అందినా పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం అసర్హులకు అందకుండా పకడ్బందీ చర్యలకు సిద్ధమైంది.

**- కీలకంగా కేవైసీ**

అక్రమ పింఛన్లను నియంత్రించేందుకు బ్యాంకుల్లో ప్రతి ఏటా కేవైసీ (నో యువర్ కస్టర్) దరఖాస్తు సమర్పించాలని రాష్ట్ర ప్ర భుత్వం సూచించింది. పింఛన్ లబ్దిదారులు తమ గుర్తింపు పత్రాలు (ఆధార్, ఫొటో, బ్యాంకు ఖాతా వివరాలు) జీవన ధ్రువీకరణ పత్రాలను బ్యాంకులకు సమర్పించాల్సి ఉంటుంది. దీంతో లబ్దిదా రుడు బతికి ఉన్నారని నిర్ధారించడం, డూప్లి కేట్ ఖాతాలను నిరోధించడం జరుగుతుంది. బ్యాంకు ఖాతాలతో ఆధార్ లింకేజ్ ద్వారా పారదర్శకతను పెంచే అవకాశం ఉంది. ఒకవేళ లబ్దిదారుడు కేవైసీ సమర్పించకపోతే పింఛన్ తాత్కాలికంగా నిలిపివేయనున్నారు. కేవైసీ ధ్రువీకరణతోపింఛన్ పథకంలో పార దర్శకత పెరిగిందని అధికారులు అభిప్రాయ పడుతున్నారు.

## 2025 జూలై 4, శుక్రవారం - తెలుగు పంచాంగం




మాసం -పక్షం
మాసం: ఆషాఢమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
నవమి: జూలై 3, ఉదయం 4:03 నుండి జూలై 4, తెల్లవారుజాము 2:05 వరకు
దశమి: జూలై 4, తెల్లవారుజాము 2:05 నుండి జూలై 5, తెల్లవారుజాము 12:06 వరకు
నక్షత్రం
చిత్తా: జూలై 3, ఉదయం 5:21 నుండి జూలై 4, ఉదయం 4:29 వరకు
స్వాతి: జూలై 4, ఉదయం 4:29 నుండి జూలై 5, ఉదయం 3:22 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:11 - 4:59
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:55 - 12:47
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 10:41 - 12:18
యమగండం: సాయంత్రం 3:32 - 5:09
దుర్ముహూర్తం: ఉదయం 8:18 - 9:10, మధ్యాహ్నం 12:47 - 1:39
వర్జ్యం: మధ్యాహ్నం 12:18 - 2:01

# వెల్దండ పాఠశాలకు ఉచిత ల్యాప్టాప్‌లు

-టాస్క్ -ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహం



**వెల్దండ, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ (గర్ల్స్) పాఠశాలకు టాస్క్, ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఉచితంగా ఎనిమిది ల్యాప్టాప్‌లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విద్యార్థులకు ల్యాప్టాప్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న డిజిటల్ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా పోటీపడేలా సాంకేతిక పరిజ్ఞానం అవసరమని, తమ ప్రతిభను మెరుగుపరచేందుకు ల్యాప్టాప్‌లు ఉపయోగపడతాయని తెలిపారు. గతంలో పాఠశాల వాష్‌రూమ్‌లకు రూ.1 లక్షతో మరమ్మతులు చేయించినట్లు ప్రిన్సిపాల్ స్వర్ణ రత్నం పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి, నాయకులు దశరథ్ నాయక్, లాలూ నాయక్, నర్సింగ్, రమేష్, రఘు, కొండల్ యాదవ్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలపాలని బీజేపీ డిమాండ్



**హుస్నాబాద్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర ప్రభుత్వం కులగణనతో పాటు నియోజకవర్గాల పునర్విభజన చేపట్టనున్న నేపథ్యంలో, కోహెడ –హుస్నాబాద్ –అక్కన్నపేట మండలాలను తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపాలని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వెంకటేశం డిమాండ్ చేశారు. కోహెడ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారంలోకి వచ్చాక హుస్నాబాద్ ప్రాంతాన్ని కరీంనగర్‌లో కలిపే హామీని మర్చిపోయారని విమర్శించారు. కేంద్రానికి భౌగోళిక సరిహద్దులు పంపేలోపు ఈ ప్రాంతాన్ని కలపాలని కోరారు. లేదంటే వారం రోజుల్లో బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ ప్రారంభిస్తామని హెచ్చరించారు. అఖిలపక్ష మద్దతుతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని తెలిపారు. కార్యక్రమంలో పిల్లి నర్సయ్య గౌడ్, మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్ యాదవ్, బొమ్మగాని శివకుమార్ గౌడ్, రామంచ రాంచంద్రరెడ్డి, పెర్యాల సాగర్ రావు, ఎడమల రాజు రెడ్డి, చిగురు సంజీవరెడ్డి, జాలిగం అనిల్, ఉల్లేంగుల సాయికిశోర్, ఎడ్ల వెంకటేష్, టి. రవి తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభం

-నైపుణ్య పరీక్షలతో రాష్ట్ర స్థాయికి ఎంపిక



**నాగర్‌కర్నూల్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా ఎస్పీ కార్యాలయంలో జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ 2025 కార్యక్రమాన్ని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపీఎస్ గురువారం ప్రారంభించారు. నారాయణపేట, గద్వాల్, వనపర్తి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల నుంచి 150 మంది పోలీస్ అధికారులు వివిధ విభాగాల్లో నైపుణ్య పరీక్షల్లో పాల్గొన్నారు. క్రైమ్ ఇన్వెస్టిగేషన్, ఫింగర్ ప్రింట్స్, ఫొటోగ్రఫీ, ఫోరెన్సిక్ రిటన్ టెస్ట్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచినవారు రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్‌కు ఎంపికవుతారని ఎస్పీ తెలిపారు.నేడు జరిగే ముగింపు కార్యక్రమానికి డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, నాలుగు జిల్లాల ఎస్పీలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని వెల్లడించారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు విద్యా బాసట

-టీఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ధర్మపురిలో పాఠ్యపుస్తకాలు, పెన్నుల పంపిణీ



**ధర్మపురి, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జగిత్యాల జిల్లా ధర్మపురిలో శ్రీనివాసుల సేవా సంస్థ (టీఎస్ఎస్ఎస్) ఆధ్వర్యంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు విద్యా అవసరాల కోసం పాఠ్యపుస్తకాలు, పెన్నులు, బ్యాగులు, షూలు పంపిణీ చేశారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో శన్ముఖ ప్రియ (12), రిషికేష్ (11) అనే చిన్నారులకు లబ్ధి చేకూరింది. గాజుల శ్రీనివాస్, పాక శ్రీనివాస్, భోగ శ్రీనివాస్ మిత్ర బృందం సహకారంతో ఈ సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఆలయ సుపరింటెండెంట్ కిరణ్, రికార్డు అసిస్టెంట్ నంబి జయశ్రీ సమక్షంలో విద్యా సామగ్రి అందజేశారు. చిన్నారుల మేనత్త వకుల వద్ద నివసిస్తున్న ఈ పిల్లలకు భవిష్యత్‌కు బాసటగా నిలిచేలా సహాయం అందించామని నిర్వాహకులు తెలిపారు.

## టి.ఎంకె.కె.ఎం రాష్ట్ర డైరెక్టర్, యువ తులసి గోశాల ట్రస్ట్ శ్రీమతి ఇందూరి లత తిరుపతి పటేల్ దంపతుల సేవలు అభినందనీయం...

మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తం రావు ...



**హైద్రాబాద్,జులై 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇటీవల జరిగిన మున్నూరు కాపు అధ్యక్ష ఎన్నికలలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఘనవిజయం సాధించిన సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ ను యువ తులసి గోశాల ట్రస్ట్ సభ్యులు ఇందూరి తిరుపతి పటేల్ గురువారం ఘనంగా సత్కరించారు. సరూర్ నగర్ లోని బాపునగర్ లో గల మున్నూరు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పుటం పురుషోత్తం రావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుటం పురుషోత్తం రావు మాట్లాడుతూ మున్నూరు కాపుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ఇందూరు లత తిరుపతి పటేల్ దంపతులను అభినందించారు. భవిష్యత్తులో యధావిధిగా మున్నూరు కాపుల సంక్షేమం కోసం పాటుపడాలని సంఘంలో సముచిత స్థానాన్ని కల్పిస్తామని వెల్లడించారు. గో పరిరక్షణ కోసం ఇందూరు తిరుపతి పటేల్ దంపతులు చేస్తున్న కృషిని మరువలేమని పుటం పురుషోత్తం రావు వివరించారు. ఇందూరి లత తిరుపతి పటేల్ దంపతులు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఘనవిజయం సాధించిన పురుషోత్తమరావు పటేల్ గత నాలుగు దశాబ్దాలుగా కులం సంక్షేమం కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి, అంబర్పేట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉప్పు సత్యనారాయణ పటేల్, సంఘం నాయకులు అనంతుల నవీన్ పటేల్, కోసిగ అనికేత్, పాశం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై గుంతలు .... ప్రయాణికులు అవస్థలు





**యాచారం, జూలై 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యాచారం మండలం నక్కర్త మేడిపల్లి నుంచి కడ్తల్ మండలం పల్లెచెల్క తండా వెళ్లే రహదారి అడుగడుగునా శిథిలమైంది. అయిదు కిలో మీటర్లు మేర బిటి రోడ్డు దెబ్బతిని అధ్వానంగా మారడంతో నిత్యం ప్రజలు , రైతులు, నరక యాతన పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# భవిత కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలకపల్లి మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం పరిశీలించారు. ప్రత్యేక అవసరాల బాలబాలికలకు అందిస్తున్న విద్యా, థెరపీ సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శారీరక –మానసిక అభివృద్ధికి ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ వంటి సేవలు అత్యవసరమని, నాణ్యమైన ఉపకరణాలు, టెక్స్‌బుక్స్, కౌన్సిలింగ్, టెక్నాలజీ ఆధారిత వనరులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల రూ.2 లక్షలతో కొనుగోలు చేసిన థెరపీ పరికరాలను పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట విద్యాశాఖాధికారి రమేష్ కుమార్, తహసిల్దార్ జాకిర్ ఆలి, వైఈఓ శ్రీనివాస్ రెడ్డి, కోఆర్డినేటర్ బాల నరసింహ, ఉపాధ్యాయుడు శేఖర్ తదితరులు ఉన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

-రక్త నమూనాల సేకరణపై అసంతృప్తి



**నాగర్‌కర్నూల్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలకపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులు, రక్త పరీక్షల కేంద్రాన్ని పరిశీలించి, నమూనాల సేకరణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ జాకిర్ ఆలి, వైద్య సిబ్బంది ఉన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని ఎమ్మెల్యే హామీ

**తుంగతుర్తి జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నిరు పేద కుటుంబానికి చెందిన బట్ట రాజు ఫస్ట్ లిస్టులో తన పేరు వచ్చిందని చెప్పగా పూరిగుడిసెను నేలమట్టం చేసి ఇందిరమ్మ ఇల్లు కట్టుకుందామని అనుకున్నారు ఇప్పుడు పేరు రాకపోవడంతో బాధితులు లబోదిబోమని కుటుంబ సభ్యులు కన్నీరు మునిరవుతున్నారు ఇప్పుడు రాజుకు ఇల్లు కూడా లేకుండా అయిపోయింది ప్రస్తుతం కమ్యూనిటీ హాల్ లో నివాసం ఉంటున్నాడు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎంపీడీవో కు ఫోన్ కాల్ చేసి కలెక్టర్ తో మాట్లాడి ఒక గంటలో రాజుకు ఇల్లు మంజూర అయిందని నాకు ఫోన్ కాల్ చేసి చెప్పమన్నారు వెంటనే రాజుకు ఇల్లు నిర్మించడానికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మందుల సామేలు

# పార్వతి నగర్ డ్రైనేజీ సమస్యపై స్పందన

-జేసీబీతో చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారి హామీ



కరీంనగర్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
39వ డివిజన్ పరిధిలోని పార్వతి నగర్‌లో డ్రైనేజీ నీరు నిల్వ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై స్పందించిన మున్సిపల్ అధికారి శ్రావణ్ గురువారం పర్యవేక్షించి, నేడు ఉదయం జేసీబీతో మోరిని శుభ్రపరచి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నీరు నిల్వకు కారణమైన బురుద కుంటలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు సహకరించాలని బీజేపీ 39వ డివిజన్ ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి మాసం గణేష్ కోరారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



కరీంనగర్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొత్తపెల్లి శ్రీ సచ్చితానంద ఆశ్రమం, రామాలయంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నరహరి లక్ష్మారెడ్డి, కార్యదర్శి బండ కిషన్ రెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులు బండ గోపాల్ రెడ్డి, సంధి మోహన్ రెడ్డి, గుండేటి రామచంద్రం, జాడి బాల్ రెడ్డి పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు నరహరి నారాయణరెడ్డి, భోగ సుదర్శన్ తదితరులు కూడా పాల్గొని మొక్కల నాటింపును ప్రోత్సహించారు.

# బోనాల కార్యక్రమంలో పాల్గొన్నా ఎంపీ గడ్డం వంశీ



పెద్దపల్లి, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఎర్రగుంటపల్లి శ్రీ పరివార సమేత దుర్గామాత ఆలయంలో ఆషాఢ మాసం బోనాల కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ నూతి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఎంపీకి ఘన స్వాగతం పలికారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎంపీ ఆకాంక్షించారు. ఆలయ సౌకర్యాల కల్పనపై కమిటీ వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాడే సూర్యనారాయణ, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, పాలకుర్తి రాజేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సభకు సిద్ధమైన కాంగ్రెస్ శ్రేణులు



హనుమకొండ, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హనుమకొండ కాంగ్రెస్ భవన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న సంవిధాన్ పరిరక్షణ శంఖారావం సభ విజయవంతంగా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ సభలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తలతో సమావేశమవనున్నారు. కార్యక్రమం పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు నూతన ఉత్సాహాన్ని అందించనుందని నేతలు అభిప్రాయపడ్డారు. సభ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి వాహనాల ఏర్పాట్లు, భద్రత, సమయపాలన తదితర అంశాలపై చర్చించారు. చలో హైదరాబాద్ పోస్టర్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు దుద్దిళ్ల శ్రీనుబాబు, పల్లె శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి ధర్మారావు ఆవిష్కరించారు.

# కందిసాగు రైతులకు ఉచిత విత్తనాలతో ప్రోత్సాహం

-గన్నేరువరంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి చేతుల మీదుగా పంపిణీ



మానకొండూర్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కంది సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రోత్సాహం అందిస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. గురువారం గన్నేరువరం రైతు వేదికలో జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం కింద ఉచిత కంది విత్తనాలను పంపిణీ చేశారు. కొత్తరకం కంది వంగడం ద్వారా దిగుబడి పెరిగి రైతులకు అధిక లాభాలు లభిస్తాయని, సేంద్రీయ ఎరువులతో సాగు చేయడం వల్ల ఖర్చులు తగ్గుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పంట మార్పిడితో లాభదాయకమైన పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, తెలంగాణతో పాటు ఒడిశా, కర్ణాటకల్లో ప్రయోగాత్మకంగా సాగు చేసిన కొత్తరకం కందికి మార్కెట్‌లో డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు సంచాలకుడు శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి కిర్మణయి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, డైరెక్టర్ అలువాల కోటి, కాంగ్రెస్ నాయకులు ముస్కు ఉపేందర్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, మాతంగి అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మానవధర్మానికి ప్రతిరూపం

-లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 450 మందికి ఉచిత భోజనం



కడ్తాల్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ బాలాజీ నగర్ సభ్యురాలు శ్రీమతి హరితారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కడ్తాల్ బస్టాండ్ వద్ద 450 మందికి ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ జిల్లా గవర్నర్ లయన్ జి చెన్న కిషన్ రెడ్డి ప్రారంభించగా, జిల్లా గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "అన్నం పరబ్రహ్మ స్వరూపం ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడమే గొప్ప మానవధర్మం" అని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం హంగర్ రిలీఫ్, డయాబెటిస్ అనే రెండు గ్లోబల్ కాజ్‌లపై సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సేవల కోసం ఆమనగల్ క్లబ్ సహా అనుబంధ క్లబ్బులు ఎప్పుడూ ముందుంటాయని పీడీజీ చెన్న కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో తాళ్ల అంజయ్య, జూలూరు లింగయ్య, గోవర్ధన్ రెడ్డి, గంప శ్రీనివాస్, కండె ఓంకారం, జూలూరు రమేష్, వీరబొమ్మ బిక్షపతి, కే రామ్ రెడ్డి, చేగురి వెంకటేష్, పి.ఆర్.ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మంచాల పాఠశాలలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

-విద్యార్థులకు అవసరమైన కంటిఅద్దాలు పంపిణీ






మంచాల, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మంచాల జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ పాఠశాల ప్రాంగణంలో గురువారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ సాధురం కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో డాక్టర్ బిక్షపతి, ఎమ్మెస్ రెడ్డి, భగవాన్ యాదగిరి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. కంటి అద్దాలు అవసరమైన విద్యార్థులకు గోగిరెడ్డి లచ్చిరెడ్డి అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రాందాస్, ప్రధానోపాధ్యాయులు తుల్జారాం, ఝూన్సీ, రూబియానా, క్యాంప్ కోఆర్డినేటర్ అశ్వాల బాల్ రాజ్, ఉపాధ్యాయులు జావేద్, సలీం ఖాన్, యాదయ్య, ఆనంద్ కుమార్, వాణి, నారాయణరెడ్డి, అనిత, నరసింహ, మీనా, సుదర్శన్, శివరాజ్, లింగ మహేష్, మొగిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సీనియర్ నేత హరికుమార్ గౌడ్‌కు ఘన నివాళి

అకాల మరణంపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విచారం



కరీంనగర్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
బీజేపీ సీనియర్ నేత తాళ్లపల్లి హరికుమార్ గౌడ్ అకాల మరణం పట్ల బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం తెల్లవారుజామున ఆయన ఆకస్మికంగా మృతి చెందారు. హరికుమార్ గౌడ్ వివిధ హోదాల్లో పార్టీకి సేవలందించారని, కరీంనగర్‌లో బీజేపీ బలోపేతానికి తన వంతు కృషి చేశారని జిల్లా అధ్యక్షుడు గుర్తు చేశారు. ఆయన నివాసానికి చేరుకున్న బీజేపీ నేతలు, కార్యకర్తలు భౌతికకాయానికి నివాళులర్పించారు. పార్టీ తరపున ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# లయన్ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ




కరీంనగర్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
లయన్ ఇంటర్నేషనల్ 320జి పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, మానేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇరుకుల్ల ప్రాథమిక పాఠశాలలో 35 మంది విద్యార్థులకు రూ.5000 విలువైన నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. విద్యార్థులకు పుస్తకాలు అందించిన దాత సుద్దాల రాజు గౌడ్ ను క్లబ్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ అభినందించారు. పేద విద్యార్థులకు బట్టలు, నిత్యవసరాలు అందించేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ జిల్లా కృష్ణ, ఫాస్ట్ జెడ్పీ వేముల విష్ణుమూర్తి, పడమటింటి రమేష్, సింహనాతుని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మకు హాజరైన రాష్ట్ర బీజేపీ ఓబీసీ నాయకులునారోజు కుమారస్వామి చారి



ఇబ్రహింపట్నం , జూలై 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
గ్రామీణా వైద్యులు లెంకలపల్లి శంకరాచారి తండ్రి లెంకలపల్లి రామాచారి దశదిన కర్మ సందర్భంగా వారి స్వగ్రామమైన రంగారెడ్డి జిల్లా మంచాల మండలం, బోడకొండ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై... రామాచారి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించి, శంకరా చారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యం నింపిన శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారోజు కుమారస్వామి చారి. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం చింతపల్లి మండల అధ్యక్షుడు సైదులు, శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి బండికట్ల వెంకటేశ్వర చారి, కుందనం రవికిరణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వచ్చిన నూతన ఎంపీడీవో కు కాంగ్రెస్ నాయకుల సన్మానం



యాచారం,జూలై 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :
యాచారం మండలంలో నూతన ఎంపీడీవో రాధారాణి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో యాచారం మండలం మాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో మాల్ మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్ యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్ మాల్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడు గుంట్ల రమేష్ మాల్ టౌన్ అధ్యక్షులు గిరి గాలయ్య మాల్ జిల్లా పరిషత్ హై స్కూల్ మాజీ చైర్మన్ గుడు గుంట్ల కృష్ణ తదితరులున్నారు.

## హార్టికల్చర్ -సెరికల్చర్ అధికారులతో రైతు కమిషన్ సమీక్ష

-ఉద్యోగాల కొరత, మార్కెట్ సమస్యలపై చర్చ



హైదరాబాద్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

బీఆర్కే భవన్‌లో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షతన హార్టికల్చర్, సెరికల్చర్ అధికారుల సంఘం నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉద్యానవన, పట్టు పరిశ్రమల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ప్రతిరోజూ రాష్ట్రానికి లక్షల మెట్రిక్ టన్నుల కూరగాయలు దిగుమతి అవుతున్నాయని, స్థానికంగా సాగు విస్తీర్ణం పెంచాల్సిన అవసరం ఉందని కమిషన్ సూచించింది. ఉద్యానవన శాఖలో ఉద్యోగాల కొరత, రైతులకు మార్కెట్ సమస్యలు, ఆధునిక పద్ధతులపై అవగాహన లోపం వంటి అంశాలను అధికారులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. పట్టు పరిశ్రమలోనూ ఉద్యోగాల భర్తీ లేకపోవడం, అవగాహన లోపం వల్ల రైతులు ఈ రంగం వైపు రావడం లేదని పేర్కొన్నారు. పట్టు పురుగుల పెంపకం ద్వారా నెలవారీ ఆదాయం సాధ్యమని, ఇది నష్టంలేని సాగు అని వివరించారు. గత ప్రభుత్వంలో సెరికల్చర్‌ను హార్టికల్చర్‌లో విలీనం చేయడం వల్ల నిర్లక్ష్యం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాలన్నింటిని రాతపూర్వకంగా సమర్పించాలని కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అధికారులను కోరారు. సమావేశంలో కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చెవిటి వెంకన్న, భవానీ రెడ్డి, గడుగు గంగాధర్, మెంబర్ సెక్రటరీ గోవిందు, వ్యవసాయ అధికారి వెంకట హరి ప్రసాద్, రజిత, హార్టికల్చర్ అధికారులు సందీప్, విద్యాసాగర్, పరిశ్రమ శాఖ నేతలు శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోల్కంపల్లి మాజీ ఎంపిటిసి కళమ్మ మృతి

నివాళులర్పించిన బిఆర్ఎస్ నేత సత్తు వెంకటరమణారెడ్డి.



ఇబ్రహీంపట్నం,జూలై 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

పోల్కంపల్లి మాజీ ఎంపిటిసి సభ్యురాలు చెరుకూరి కళమ్మ ( 50 ) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం కన్నుమూశారు.పోల్కంపల్లి – నాగన్ పల్లి ఎంపిటిసిగా సిపియం పార్టీ నుండి 2001 నుండి 2006 వరకు ఆమె ప్రాతినిధ్యం వహించారు. కళమ్మ ఆకస్మిక మరణంతో ఆమె ఎంపిటిసి గా సేవలందించిన పోల్కంపల్లి , నాగన్ పల్లి గ్రామాలలో విషాదచాయలు అలముకున్నాయి. కళమ్మ మృతి పట్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే ప్రజా ప్రతినిధిగా కళమ్మ నిస్వార్థంగా ప్రజలకు సేవలందించారని ఆయన గుర్తుచేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి కళమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి ,కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దేరంగుల నర్సింహ్మా , మాజీ సర్పంచులు దానయ్య గౌడ్ , చెరుకూరి అండాలుగిరి , మాజీ ఎంపిటిసి చెరుకూరి మంగ రవీందర్ , ధనరాజ్ , భాస్కర్ రెడ్డి , యాదయ్య , కృష్ణ , వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచానికే పరిమితమైన లబ్ధిదారుని ఇంటికెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులిచ్చిన ఎమ్మెల్యే

-పారదర్శకంగా చెక్కుల పంపిణీ: డా. కవ్వంపల్లి



మానకొండూర్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

అనారోగ్యంతో మంచానికే పరిమితమైన పార్వెళ్ల గ్రామానికి చెందిన యాళ్ల స్వామిరెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 1.30 లక్షల చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ స్వయంగా ఇంటికెళ్లి అందజేశారు. గన్నేరువరం రైతు వేదికలో 47 మందికి 16.29 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా, స్వామిరెడ్డి రాలేకపోవడంతో ఆయన ఇంటికి వెళ్లి చెక్కులు అందజేశారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.చెక్కుల పంపిణీలో పారదర్శకత పాటిస్తున్నామని, కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే ఖండించారు. తక్కువ సమయంలోనే ఆర్థిక సహాయం మంజూరవుతోందని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, అదనపు సంచాలకుడు శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి కిర్మణయి, కాంగ్రెస్ నేతలు ముస్కు ఉపేందర్ రెడ్డి, పులి కృష్ణ, అలువాల కోటి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, మాతంగి అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి కలెక్టర్ ఆదేశం

-ఆగస్టు 15లోపు భూ సమస్యలపై తుది నిర్ణయం



నాగర్‌కర్నూల్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారం కోసం రెవెన్యూ అధికారులు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి కొత్త రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా మండలాల వారీగా సదస్సులు నిర్వహిస్తున్నారు. ఇందులో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, సర్వే నెంబర్ మిస్సింగ్, సాదాబైనామాలు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర అంశాలపై దరఖాస్తులు స్వీకరించారు. భూభారతి పోర్టల్‌లో దరఖాస్తుల నమోదు ప్రక్రియను పూర్తిస్థాయిలో నిర్వహించాలని, సంబంధిత తహసిల్దార్లు నోటీసులు జారీ చేసి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఆగస్టు 15లోపు పరిష్కారం చేయాలని కలెక్టర్ సూచించారు. తెలకపల్లి మండలంలో 525 దరఖాస్తులు వచ్చాయని, వాటిని ఆన్లైన్‌లో నమోదు చేసి, దరఖాస్తుదారులకు నోటీసులు పంపించామని తహసిల్దార్ జాకీర్ అలీ జిల్లా కలెక్టర్కు వివరించారు.




## నాగర్‌కర్నూల్ అభివృద్ధికి బ్యాంకులు భాగస్వాములవ్వాలి

-రుణాల మంజూరులో వేగం, పారదర్శకత అవసరం
- కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్‌కర్నూల్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

జిల్లా అభివృద్ధికి బ్యాంకులు కీలక భాగస్వాములవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన డిసిసి -డీఎల్ఆర్‌సి (బ్యాంకర్ల) సమావేశంలో ఆయన అధ్యక్షత వహించారు.

**వ్యవసాయరుణాలకు ప్రాధాన్యత**

జిల్లా వరి సాగు ఆధారితంగా పేరుగాంచినందున, రైతులకు విరివిగా వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళ శక్తి, మహిళా స్వయం సహాయక సంఘాల లింకేజీ, విద్యారుణాలు వంటి పథకాల్లో రుణాల మంజూరుకు బ్యాంకులు సహకరించాలని కోరారు.

**కేంద్ర పథకాల అమలుపై దృష్టి**

పీఎం విశ్వకర్మ యోజన, పీఎం సూర్యఘర్, స్టాండ్ ఆఫ్ ఇండియా, పీఎంఈజీపీ, ముద్రా లోన్స్ వంటి పథకాలకు సంబంధించి రుణ లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

**వెనుకబడిన వర్గాలకు మద్దతు**

ఆదివాసులు, గిరిజనులు, బలహీన వర్గాల శ్రేయస్సుకు ప్రభుత్వం మంజూరుచేసిన రుణాలు అందించేందుకు బ్యాంకులు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. దరఖాస్తుల తిరస్కరణకు కారణాలు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.

**దిశ సమావేశానికి సిద్ధంగా ఉండాలి**

జూలై 15న జరగనున్న దిశ సమావేశానికి పూర్తి రుణ వివరాలతో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి, ఆర్బీఐ ఎల్డీఓ రాములు, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ



పాలమూరు,జూలై 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

తెలంగాణ సాయుధ పోరాటం తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరించారు. రజాకర్లు దేశ్ముఖులు దొరలు జమిందార్ల దుర్మార్గాలు, దురాగతాలను సహించలేక వారిపై వీరోచితంగా పోరాడి అమారుడైన దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణ మహబూబ్ నగర్ జిల్లా వేదిరే గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పాల్గొన్న బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీ క్యామ మల్లేష్ పాల్గొన్నారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో బలిదానాలు చేశారని గుర్తుచేశారు. తెలంగాణ రైతాంగ, సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డు కొమరయ్య అన్నారు. రజకర్ల దురాగతాల దుర్మార్గాలపై వీరోచితంగా పోరాడిన మహా ధైర్యశాలి కొమరయ్య అన్నారు. ఆయన తెలంగాణ సాధనకు కృషి చేశారన్నారు. కురుమలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. సమాజంలో గౌరవం దక్కాలన్నా గౌరవప్రదమైన జీవనం గడపాలంటే విద్యతోనే సాధ్యం అన్నారు.ప్రాచీన కళలను కాపాడుతున్న ఒగ్గు కళాకారుల్లో మంచి నైపుణ్యం ఉంటుందన్నారు. వారిని కాపాడుకోవాలసిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కురుమ సంఘాలవారు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి.



గజ్వేల్, జూలై 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)

గజ్వేల్ నియోజకవర్గంలోనీ తూప్రాన్ పురపాలక సంఘం పరిధిలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న గజ్వేల్ మాజీ శాసనసభ్యులు, సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలోని 16వ వార్డ్, 11వ వార్డులలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేయించడం జరిగింది. తదనంతరం 13వ వార్డ్ లో కొత్తగా ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ పురపాలక మాజీ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెర రవీందర్ గుప్తా, కౌన్సిలర్లు కొడిప్యాక నారాయణ గుప్తా,బాణాపురం రాజు, జిన్న భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిండ్ల కృష్ణ, బజారు విశ్వరాజ్, రామునిగారి నాగరాజు గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు





**పాలమూరు, జూలై 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
శ్రీశ్రీశ్రీ వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్ లో జూన్ 26 గురువారం నుండి జూలై 05 శనివారం వరకు ప్రతి రోజు ఉ. 7:30 నిముషాలకు గణపతి పూజ, గోపూజ, పంచామృత అభిషేకం, తిరిగి సా. 6 గంటల నుండి గణపతిపూజ, కుంకుమార్చన, వారాహి హోమం, పల్లకి సేవా, అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు ఆలయపూజారి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం భక్తుల హృదయాలను అనుసంధానించడంతో పాటు, ఆధ్యాత్మిక శాంతిని పంచింది. ఆషాడ మాసంలో జరుగుతున్న శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పాలమూరు కాలనికి చెందిన సేవాభూషణ్ అవార్డు గ్రహిత డా.నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్ సాయంత్రం వేళ ఆలయములోని వారాహిమాత అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చన చేయించి పూజారిగారితో ఆశీర్వాదం తీసుకున్నట్లు తెలిపారు. తదనంతరం అక్కడ వున్న శనేశ్వరుడు,శివుడిని, గోమాతను దర్శించుకున్నాక అక్కడ జరుగుతున్న హోమం మరియు అక్కడికి వచ్చిన భక్తులతో నిర్వహిస్తున్న కుంకుమార్చనలలో మరియు పల్లకిసేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతు ప్రశాంతమైన వాతావరణంలో ఆలయం వున్నది. భక్తులు భక్తిశ్రద్దలతో హోమం, కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొనడం అదేవిదంగా ఆలయ పూజారి హోమం మరియు పూజ కార్యక్రమంలు నిర్వహిస్తూ ఆలయ అవరణలో వున్న భక్తులకు ఎన్నో మంచి విషయాలను చెప్పడం, దేవాలయ ఆవరణ భక్తులు చేస్తున్న అమ్మవారి నామస్మరణతో అధ్యాత్మికతను నింపుకుంది అని వర్షము పడుతున్న భక్తులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాణ్యత కన్నా వ్యాపారమే లక్ష్యంగా మారిన విద్యా రంగం




నాణ్యమైన బోధన క్షీణత సాధారణంగా బోధనలో ఉండాల్సిన విలువలు, వ్యక్తిత్వ వికాసాన్ని ప్రోత్సహించే అంశాలు, జ్ఞానవృద్ధికి అవసరమైన ప్రశ్నలు, అన్వేషణ వంటి అంశాలు ఇప్పుడిప్పుడే లేవు. క్లాసులు ఇప్పటికీ బిట్ పేపర్‌ల మీద ఆధారపడినట్టే ఉన్నాయి. కార్పొరేట్ పాఠశాలల వృద్ధి ఒకవైపు సౌకర్యాలను పెంచినా, మరొకవైపు విద్యా విలువలను నశింపజేస్తోంది. విద్యను వ్యాపారంగా చూడటం వల్ల విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి నష్టం జరుగుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం, తల్లిదండ్రులు, విద్యావేత్తలు స్పందించి సరైన మార్గదర్శకాలు, అమలుచేయాల్సిన అవసరము ఉంది.

### కార్పొరేట్ దాటికి కష్టాల్లో బడ్జెట్ పాఠశాలలు

దేశవ్యాప్తంగా కార్పొరేట్ పాఠశాలల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఏసితరగతి గదులు, ఐప్యాడ్‌లు, సాంకేతిక పాఠాలు అంటూ విద్యను వ్యాపారంగా మలుస్తున్న ఈ పాఠశాలలు విద్యా ప్రమాణాలను గణనీయంగా దెబ్బతీశాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల్లో అభ్యాస పద్ధతులు, సృజనాత్మక ఆలోచనలకు బదులు మార్కులపై మాత్రమే దృష్టి పెట్టే విధానం కార్పొరేట్ పాఠశాలల్లో హంగుగా మారింది. విద్యార్థులుఏంనేర్చుకుంటున్నారన్న దానికంటే, వారు పరీక్షల్లో ఎంత మార్కులుస్కోర్ చేస్తారన్నదే ప్రధానంగా మారింది. పలువురు విద్యావేత్తల వాదన ప్రకారం ఇలాంటి పాఠశాలలు చదువును జీవన నైపుణ్యంగా కాకుండా, కేవలం ర్యాంకుల పోటీగా మలుస్తున్నాయి.

పిల్లల్లో స్వతంత్ర ఆలోచనశక్తికి చోటుండటం లేదు. పాఠశాలలు కాదు ఎ బ్రాండ్లు! ఈ పాఠశాలలు చదువుతోపాటు తమను ఒక "బ్రాండ్"గా నిలబెట్టుకోవడానికి భారీ స్థాయిలో ప్రకటనలు చేస్తున్నాయి. టీవీ, హోర్డింగ్‌లు, సోషల్ మీడియా ద్వారా "100% రిజల్ట్స్ స్టేట్ ర్యాంక్స్ వంటి ప్రచారాలపై భారీ ఖర్చు చేస్తూ తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారు. వారి మాటలకు తల్లిదండ్రులు వారి స్థాయికి మించి పిల్లలపై ఖర్చు పెడుతున్నారు కార్పొరేట్ పై తల్లిదండ్రులకు అవగాహన లేకపోవడం వలన బడ్జెట్ పాఠశాలలో ఉన్న విద్యార్థుల ఆ కారణంగా తీసుకువెళ్లి కార్పొరేట్ పాఠశాలలో చెప్పిస్తున్నారు అందువలన బడ్జెట్ పాఠశాలల పరిస్థితి గందరగోళానికి గురవుతూ కష్టాల్లో కోరికపోతున్నారు. కార్పొరేట్ విధానాలవలన విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతుందిఈ తత్వం వల్ల విద్యార్థులపై అకారణ ఒత్తిడి పెరుగుతోంది.

విద్య అనేది ఆనందంగా ఉండాల్సిన ప్రక్రియ కాగా, ఇప్పుడు అది ప్రయోజనల కోసం నడిచే రేసుగా మారింది. ఫలితంగా మానసిక ఒత్తిడి, నిరుత్సాహం,ఆత్మవిమర్శలు పెరిగిపోతున్నాయి.

వ్యాసకర్త
రామకృష్ణా రెడ్డి
సీనియర్ పాత్రికేయులు



# సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ ను సత్కరించిన పాశం కరుణాకర్.....

**హైదరాబాద్, జులై 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇటీవల జరిగిన ఎన్నికలలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఘనవిజయం సాధించిన సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ ను పెద్ద అంబర్పేట్ 15వ వార్డు కు చెందిన పాశం కరుణాకర్ పటేల్ మరియు ఆ వార్డు సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. సరూర్ నగర్ లోని బాపునగర్ లోనీ పురుషోత్తం రావు నివాసంలో పుటం పురుషోత్తం రావు ను పాశం కరుణాకర్ పటేల్ మరియు పాశం జైహింద్, పాశం యాదగిరి, పాశం కరన్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పుటం పురుషోత్తం రావు మాట్లాడుతూ పాశం కరుణాకర్ పటేల్ నేతృత్వంలో మున్నూరు కాపుల సంక్షేమం కోసం పాటుపడాలని మర్పల్లి వార్డు సభ్యులను కోరారు. ఈ సందర్భంగా పాశం కరుణాకర్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఘనవిజయం సాధించిన పురుషోత్తమరావు పటేల్ గత నాలుగు దశాబ్దాలుగా కులం సంక్షేమం కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి, అంబర్పేట్ కోఆర్డినేటర్ ఉప్పు సత్యనారాయణ, అనికేత్ కోసిగ, నవీన్ అనంతుల తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

-దరఖాస్తు గడువు ఆగస్టు 13




**నాగర్‌కర్నూల్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
డా. బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో 2025 విద్యా సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్, అధ్యయన కేంద్ర సమన్వయకర్త ఎం. అంజయ్య తెలిపారు. గురువారం కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో అడ్మిషన్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఇంటర్, ఐటీఐ, డిప్లమా పూర్తి చేసిన విద్యార్థులు బిఆర్ఎఓయు ద్వారా డిగ్రీ కోర్సులకు ఆగస్టు 13లోపు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఓపెన్ డిగ్రీ, రెగ్యులర్ డిగ్రీకి సమానమేనని, విద్యార్థులు అపోహలు పెట్టుకోకుండా అభ్యర్థించాలన్నారు. 2వ, 3వ సంవత్సరం విద్యార్థులు అడ్మిషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తు కోసం 10వ తరగతి, ఇంటర్ మెమోలు, ఆధార్, కుల ధృవీకరణ పత్రం, ఫోటోలు అప్‌లోడ్ చేసి ఆన్లైన్‌లో నమోదు చేయాలి. వివరాలకు 7382929779 నంబర్ లేదా నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలను సంప్రదించవచ్చని సూచించారు.

# ఘనంగా టూ వీలర్ మెకానిక్ దినోత్సవం



**ఆమనగల్లు, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రపంచ టూ వీలర్ మెకానిక్ దినోత్సవాన్ని ఆమనగల్లు టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టూ వీలర్ సృష్టికర్త గాట్లేబ్ డైమండ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మెకానిక్‌లకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మెకానిక్‌లు మాట్లాడుతూ, తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికశాఖ ద్వారా ప్రతి మెకానిక్‌కు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పర్వతాలు, ప్రధాన కార్యదర్శి వస్పూల కృష్ణ, ఉపాధ్యక్షుడు రాఘవేందర్, గౌరవ అధ్యక్షులు కొండల్, కార్యదర్శి ఏలే శ్రీను, బిచ్చా సింగ్, జంగయ్య, జహంగీర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే సభ విజయవంతం చేయాలి

అచ్చంపేటలో కాంగ్రెస్ నేతల సమీక్ష, గ్రామ అధ్యక్షులకు ఎమ్మెల్యే పిలుపు



**అచ్చంపేట, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొజ్జ సంధ్యారెడ్డి పిలుపునిచ్చారు. అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి గ్రామ శాఖ అధ్యక్షులు, మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఈ సమ్మేళనానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ప్రతి గ్రామం నుంచి అధ్యక్షులు తప్పనిసరిగా హాజరై సభను విజయవంతం చేయాలని నేతలు కోరారు. కార్యక్రమం ద్వారా పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు నూతన ఉత్సాహం కలిగించేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు.

# వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

**మిర్యాలగూడ జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులో తగు సమాచారం మేరకు రూరల్ పోలీసులు వ్యభిచార గృహాలపై గురువారం దాడులు నిర్వహించారు. మిర్యాలగూడ రూరల్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఆర్డిఓ ఆఫీస్ ఎదురుగా ఇల్లు గల మహిళా ఇంటిలో ఇద్దరు మహిళలను వ్యభిచారం నిర్వహిస్తున్నారని సమాచారం పై వెళ్లి తనిఖీ నిర్వహించారు. ఇద్దరూ విటులు ఆరు మంది మహిళలు బాధితులను పట్టుకున్నారు. బాధితులు మహిళలు విటులు కూడా మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన వారే ఉన్నారు. వారి వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లు వేయి రూపాయల నగదును స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# కేజీబీవీ బోధన పోస్టులకు వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం

జూలై 4న 1:3 నిష్పత్తి ప్రకారం డీఈఓ కార్యాలయంలో సర్టిఫికెట్ల పరిశీలన



నాగర్‌కర్నూల్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
జిల్లాలోని కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న సీఆర్టీ, పీజీ సీఆర్టీ, పీఈటీ పోస్టులకు 2023 రాత పరీక్ష ఆధారంగా ఎంపికైన అభ్యర్థులకు నేడు 1:3 నిష్పత్తి ప్రకారం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి నుంచి పీజీ వరకు విద్యార్హతల పత్రాలు, స్థానిక స్థితి, కుల, ఆదాయ ధృవీకరణ, దివ్యాంగుల సర్టిఫికెట్లు, అనుభవ పత్రాలు, ఈడబ్ల్యూఎస్ ధృవీకరణలు తప్పనిసరిగా తీసుకురావాలి. వెరిఫికేషన్ ఉదయం 11.30 గంటలకు డీఈఓ కార్యాలయంలో జరుగుతుంది. ఎంపికైన అభ్యర్థుల వివరాలు జిల్లా వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు.

# గురుకుల పాఠశాలలో ఆహార నాణ్యత కరువైన వైనం



చేవెళ్ల జూలై 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మండల కేంద్రంలోని గొల్లపల్లి వద్ద గల గురుకుల పాఠశాలలో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో "బడి బాట" కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా తరగతి గదులు, వంట గది, బాత్రూమ్ తనికి చేశారు. తనిఖీలో ఆహార నాణ్యత కరువైన వైనం వెలుగు చూసింది నాణ్యత లేని ఆహారం తీసుకోవడం వల్ల విద్యార్థుల ఆరోగ్య దెబ్బతింటే బాద్యులు ఎవరు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పూలపల్లి పృథ్వీరాజ్, రవికుమార్( ఆర్కె ), యం.డి ఆసిఫ్, ఉప సర్పంచ్ భాస్కర్, అప్పారెడ్డిగూడెం కార్తీక్ , యం.డి అమాన్, సైఫ్ అలీఖాన్, యు.అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ పై చర్యలు ఏవి?

తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ( టిఎస్ఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్



శంషాబాద్,జులై 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు స్కూలు చట్టవిరుద్ధంగా స్కూల్లో ముందర ఇష్టం వచ్చినట్లు టెక్నో టాలెంట్ గ్రామర్ పెట్టుకుని మధ్యతరగతి కుటుంబాల మంచి లక్షల రూపాయలు వసూలు చేస్తూ చట్ట విరుద్ధంగా బుక్స్ డ్రస్సులు అమ్ముతూ ఎమ్మార్పీ రేట్లు కన్నా అధికంగా వసూలు చేస్తూ ఏ అధికారి మమ్మల్ని ఏమి చేయడు అనే దిక్కారంతో ఉన్నటువంటి ప్రవేటు స్కూల్ ల పైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకొని చట్ట విరుద్ధంగా నడుస్తున్నటువంటి స్కూల్లను వెంటనే సీజ్ చేయాలని శంషాబాద్ మండల ఎంఈఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లేని పక్షంలో విద్యార్థి సంఘం చట్టపరంగా ముందుకి వెళ్తుందని వారికి తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజిపేట్ రమేష్ గౌడ్ . పాలమూరు జిల్లా అధ్యక్షుడు యాదగిరి ఇతర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

-యువతే భవిష్యత్తు అన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



నాగర్‌కర్నూల్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తీగల వెంకటస్వామి కన్వెన్షన్ హాల్‌లో యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డిసిసి అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గ, మండల స్థాయి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, "యువతలోనే రాష్ట్ర భవిష్యత్తు దాగుంది. ప్రజల సమస్యలపై పోరాడే ధైర్యం, సమాజానికి సేవ చేయాలనే తపన యూత్ కాంగ్రెస్ కార్యకర్తల్లో కనిపిస్తోంది" అని అన్నారు. యువతకు నాయకత్వ అవకాశాలు కల్పిస్తూ, పార్టీ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లే వారిని ప్రోత్సహించడంలో తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. యువ నేతల కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షుడు కోటయ్య, అసెంబ్లీ అధ్యక్షులు తిరుపతి గౌడ్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కొడిదల రాము, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బడంగ్ పెట్ జులై 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్, కురుమలగూడ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మరియు పెండింగ్‌లో ఉన్న పనులపై ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యంగా గాంధీనగర్ నుండి నాదర్గుల్ వెళ్లే మెయిన్ రోడ్డు నిర్మాణానికి అంతరాయంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, మరియు చెట్లు నాలుగు రోజుల్లో తొలగించాలని అట్టి రోడ్డు పనులు వారం రోజుల్లో ప్రారంభించాలని విద్యుత్ మరియు ఫారెస్ట్ అధికారుల్ని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. కురుమలగూడ జెఎన్ఆర్ఎం అపార్ట్మెంట్ వాసులకి త్రాగడానికి మంచినీరు అందించాలని హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారుల్ని ఆదేశించారు. పలు అభివృద్ధి పనులు టెండర్లు పూర్తయినా ఇప్పటికీ ప్రారంభం కాని పరిస్థితిపై ఆరా తీయగా, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణమని స్పష్టమైందన్నారు. నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని, అవసరమైతే కాంట్రాక్ట్ రద్దు చేసి కొత్త కాంట్రాక్ట్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని, టెండర్ల ప్రక్రియను వేగంగా పూర్తిచేసి పనులను వెంటనే ప్రారంభించాలని, అలాగే పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ, ఫారెస్ట్, హెచ్ఎండబ్ల్యూఎస్ శాఖల అధికారులు, మున్సిపల్ డీఈ, ఏఈలు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మానకొండూరులో నమూనా ఇందిరమ్మ ఇంటి ప్రారంభం

నిరుపేదలకు గూడు కల్పించడమే లక్ష్యం: ఎమ్మెల్యే కవ్వంపల్లి



మానకొండూరు, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
శంకరపట్నం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటిని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. "గూడు లేని నిరుపేదలకు ఇళ్లు ఇవ్వడం మా బాధ్యత. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎలాంటి వివక్షత లేదు" అని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల పాలనలో ఇళ్లు ఇవ్వలేని వారు ఇప్పుడు విమర్శలు చేయడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలో 500 మందికి పైగా బీఆర్ఎస్ కార్యకర్తలకు కూడా ఇళ్లు మంజూరయ్యాయని గుర్తుచేశారు. "ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ, రేవంత్ రెడ్డి ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శ్రీ ఎల్లమ్మ ఆలయ ముఖద్వారానికి భూమిపూజ శంకరపట్నం కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ముఖద్వార నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. దాతలు తాండ్ర నిర్మల, శంకర్ బాబును శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఎమ్మార్వో సురేఖ, టీపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, నాంపల్లి తిరుపతి, కోరం రాజిరెడ్డి, ఉప్పుగళ్ల మల్లారెడ్డి, గట్టు తిరుపతి గౌడ్, సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు మట్టి ఎక్కడ?.

మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్



మహేశ్వరం జులై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో. టిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్ మాట్లాడుతూ...పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడం జరుగుతుంది చాలా గ్రామాలలో బేస్మెంట్ వరకి కట్టడం పూర్తయింది. అయినప్పటికీ ఆ పునాదిలో మట్టి నింపుకునే అవకాశం ప్రభుత్వం కల్పించాలని అర్హులు అయితే ఎవరైతే ఉన్నారో వారందరినీ గుర్తించి వెంటనే ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి సొంత గ్రామంలోనే మట్టి తీసుకునే అవకాశం కల్పించాలి ఇప్పటికే చాలా గ్రామాలలో పనులన్నీ ఆగిపోయి ఉన్నాయి ప్రభుత్వం ఇప్పటికైనా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాదు మట్టి కూడా కల్పించే విధంగా చూడాలని మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్ తెలియజేశారు.

# ఖర్గే సభ విజయవంతం చేయాలి


– ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు


మానకొండూర్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరవుతారని, గ్రామ స్థాయి నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని ఆయన కోరారు. "రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం, పార్టీని సంస్థగతంగా బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ సభ నిర్వహిస్తున్నాం" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఖర్గే నేరుగా కార్యకర్తలతో మాట్లాడి, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై చర్చించి, వాటిని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలన్న అంశాలపై సూచనలు, సలహాలు అందించనున్నట్లు వివరించారు.

# అమ్రాబాద్‌లో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న మండలం

అమ్రాబాద్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) అమ్రాబాద్ మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఇచ్చిన హామీ మేరకు సిసి రోడ్ల నిర్మాణానికి మంజూరు లభించడంతో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే నిరంకుశ ధోరణితో మండలం అభివృద్ధికి నోచుకోలేదని స్థానికులు అభిప్రాయపడ్డారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో అభివృద్ధి పనులు ప్రారంభమవుతున్నాయని, ఇది మండలానికి మేలు చేస్తుందని కార్యకర్తలు పేర్కొన్నారు.





# రింగ్ రోడ్ పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

-రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకే రూ.300 కోట్ల ప్రాజెక్టు: పుట్ట మధూకర్



**మంథని, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మంథని నియోజకవర్గంలో రూ.300 కోట్లతో నిర్మించనున్న రింగ్ రోడ్ ప్రజలకు ప్రయోజనం కలిగించదని, కేవలం మంత్రి సోదరుడి రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసమే ఈ ప్రాజెక్టు చేపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. కూచిరాజ్‌పల్లి సమీపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం జరుగుతోందని, అదే మార్గంలో మరో రింగ్ రోడ్ నిర్మించడం ప్రజాధనాన్ని వృథా చేయడమేనని అన్నారు. ఈ నిధులను ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులకు మళ్లిస్తే మంథని అభివృద్ధి చెందుతుందని సూచించారు. వ్యాపారాలు మరింత వెనకబడతాయని, రైతుల భూములు లాక్కోవడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని, అక్కడ కొత్త బ్రిడ్జి నిర్మిస్తే రాకపోకలు సులభతరం అవుతాయని, మానేరుపై బ్రిడ్జి నిర్మాణం వల్ల మండల అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు పక్కనపెట్టి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రాజెక్టులు చేపట్టడం సరికాదని అన్నారు. మంథని ప్రజలు చైతన్యం కలిగి, ఈ అంశంపై ఆలోచించాలని పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు.

# వాసుదేవపూర్ రహదారి మరమ్మతులు చేపట్టాలి

చిరు జల్లులకే గుంతల మయం, తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు



**కద్తాల్,జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వాసుదేవపూర్ నుంచి బాలాజీ నగర్ వరకు బీటీ రహదారి పూర్తిగా గుంతల మయంగా మారిపోయిందని, చిన్న వర్షానికి బురదమయం కావడంతో వాహనదారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.వర్షపు నీరు గోతుల్లో నిలిచిపోవడంతో వాహనాలు ఇరుక్కుపోతున్నాయని, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రాత్రి వేళల్లో గోతులు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాత్కాలికంగా రహదారికి మరమ్మతులు చేపట్టాలని వాసుదేవపూర్ గ్రామస్తులు కోరుతున్నారు.

# పెండింగ్ పనులపై సమీక్ష

త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి ఆదేశం



**హైదరాబాద్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి మరియు నాగర్‌కర్నూల్ జిల్లాలకు చెందిన పంచాయతీ రాజ్, ట్రైబల్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు, గుత్తేదారులతో హైదరాబాద్ లోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రారంభం కావలసిన ప్రాజెక్టుల వివరాలను సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఈ విజయ్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర సింగ్, సత్యనారాయణ, ఏఈ పరమేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీపీఓలకు నియామక పత్రాలు, పూర్వ వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరిన రెవెన్యూ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి...

-జీపీఓలకు అతి త్వరలోనే నియామక పత్రాలు..
-రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో సీసీఎల్ఏ సమావేశం...



**హైదరాబాద్, జూలై 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్రంలో అతి త్వరలోనే గ్రామ పరిపాలన అధికారుల కు నియామక పత్రాలను అందజేసి విధుల్లోకి తీసుకోనున్నారని రెవెన్యూ జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే జీపీఓ నియామకం కోసం పరీక్ష రాసి అర్హత సాధించిన 3,454 మందికి మొదటి విడతలో ఈ అవకాశం దక్కుతుందన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ, సీసీఎల్ఏ లోకేష్ కుమార్ గురువారం రెవెన్యూ ఉద్యోగ సంఘాలైన డిప్యూటీ కలెక్టర్ల సంఘం, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి ప్రిన్సిపల్ సెక్రటరీ, సీసీఎల్ఏ లోకేష్ కుమార్ దృష్టికి పలు విషయాలను తీసుకెళ్లారు.
రాష్ట్రంలో ఉన్న 10,954 గ్రామాలలో ఆదే సంఖ్యలో జీపీఓల నియామకం చేయాలన్నారు. కానీ ప్రస్తుతం 3,454 మంది మాత్రమే ఎంపిక అయ్యారని గుర్తు చేశారు.


## భాజపా అధ్యక్షున్ని అభినందించిన ఎడెల్లి అజయ్...



**అంబర్పేట్, జులై 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భాజపా అధ్యక్షతనలుగా నియమితులైన ఎన్.రామచంద్రరావు ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ నాయకులైన ఎన్.రామచంద్రరావు ను అధ్యక్షులుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కేవలం భారతీయ జనతా పార్టీలోనే సాధారణమైన కార్యకర్తను కూడా రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం జరుగుతుందని మరొకసారి రామచంద్ర రావు నియామకం ద్వారా నిరూపించడం జరిగిందని అన్నారు. రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన వ్యాపింపజేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో, జిహెచ్ఎంసి, మున్సిపాలిటీలు అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండాను అసెంబ్లీ పైన ఎగురవేయడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగర బిజెపి నాయకులు కనకట్ల హరి, ఏడెల్లి భాస్కర్, రాణా ప్రతాప్ తదితరులు ఉన్నారు.

## వి హెచ్ ను సన్మానించిన మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్...

నూతన కార్యవర్గాన్ని అభినందించిన వీహెచ్...



**అంబర్ పేట్, జూలై 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఇటీవల జరిగిన ఎన్నికలలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులుగా గణ విజయం సాధించిన సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మరియు కార్యవర్గం మాజి రాజ్యసభ సభ్యులు, మాజీ పీసీసీ అధ్యక్షులు వి.హనుమంత్ రావు ను అంబర్ పేట లోని వారి గృహములో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా వి.హనుమంత్ రావు మాట్లాడుతూ మున్నూరు కాపు రాష్ట్ర కార్యవర్గం ఎన్నికల ద్వారా అధ్యక్షుల, ప్రధాన కార్యదర్శి, కోశాధికారు లను ఎన్నుకోవడం శుభపరిణామమని అని అభిందించారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్, ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య కోశాదికారి, కంచి సత్యనారాయణ, కార్యనిర్వాహన అధ్యక్షులు బుక్క వేణు గోపాల్, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ మాజీ అధ్యక్షులు కాశెట్టి ఆనంద్, విశ్రాంత ఎస్పీ జై హింద్, పిసిసి రాష్ట్ర నాయకులు పోలినేని రామ్మోహన్ రావు, అంబర్ పేట కోఆర్డినేటర్ ఉప్పు సత్యనారాయణ, నల్గొండ జిల్లా అధ్యక్షులు వాసుదేవుల వెంకట నర్సయ్య, ప్రధాన కార్యదర్శి నేతి వెంకటేశ్వర్లు, మిర్యాల గూడా కోఆర్డినేటర్ పందిరి వేణు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ రెప్‌ల హక్కుల పరిరక్షణకు డిమాండ్



**కరీంనగర్, జూలై 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మెడికల్ రిప్రజెంటేటివ్స్ హక్కులను కాపాడాలని బీఎంఎస్ఆర్ఏ రాష్ట్ర అధ్యక్షుడు పప్పుల సురేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిషేధం వెనక్కి తీసుకోవాలని, 8 గంటల పని విధానం, కనీస వేతన అమలు, ఫార్మా కంపెనీల ఆగడాలపై నియంత్రణ కోరుతూ కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలకు వినతిపత్రాలు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు క్యాతం శ్రీనివాస్, మాదాసు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 5న అంబర్ పేట్ మున్నూరు కాపుల సదస్సు

అలీ కేఫ్ చౌరస్తాలోని కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 2 గంటలకు...
సదస్సును విజయవంతం చేయాలని నిర్వాహకుల విజ్ఞప్తి...





**అంబర్ పేట్, జులై 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అంబర్ పేట్ మున్నూరు కాపు ల సదస్సు జూలై 5 శనివారం మధ్యాహ్నం అలీ కేఫ్ చౌరస్తాలోని కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరగనున్నదని నిర్వాహకులు తెలిపారు.
ఈ సదస్సుకు అంబర్పేట్ నియోజకవర్గం నలుమూలల నుంచి వందలాది మున్నూరు కాపు కుటుంబ సభ్యులు హాజరుకానున్నారనీ వారన్నారు.
సమావేశం సమాచారాన్ని
మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు కు వారి నివాసంలో అంబర్పేట్ నియోజకవర్గ వర్గానికి చెందిన మున్నూరు కాపు ప్రముఖులు కలిసి వివరించడం జరిగింది. అదేవిధంగా ఈ సమావేశానికి వి.హనుమంతరావును ముఖ్యఅతిథిగా హాజరు కావలసిందిగా నిర్వహణ కమిటీ విజ్ఞప్తి చేసింది. హనుమంతరావు ను



ఆహ్వానించిన వారిలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కాశెట్టి ఆనంద్, పిసిసి రాష్ట్ర నాయకులు పోలినేని రామ్మోహన్ రావు, రిటైర్డ్ ఎస్పీ రాంపల్లి జైహింద్, నియోజకవర్గం కోఆర్డినేటర్ ఉప్పు సత్యనారాయణ, కమిటీ సభ్యులు సిహెచ్ శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబర్పేట్ నియోజకవర్గంలో తొలిసారిగా జరుగుతున్న సదస్సును విజయవంతం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇటీవల నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో జరిగిన మున్నూరు కాపు సంఘం కార్యవర్గాన్ని కూడా ఈ సమావేశానికి ఆహ్వానించినట్లు వారు తెలిపారు.